**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22-03-2017.**

# టెన్త్ మరియు ఇంటర్‌లో ప్రతిభ కనపరిచిన పోలీస్ పిల్లలకు పారితోషకం

2015-2016 విద్యా సంవత్సరంలలో టెన్త్ (33) మరియు ఇంటర్ (32) పరిక్షలలో మంచి ప్రతిభ కనపరిచిన 65 మంది పోలీస్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు నగరపోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారు అభినందించి వారికి సర్టిఫికేట్లను మరియు పారితోషకం అందించారు.

ఈ ప్రతిభ పురష్కారాలను ఈ రోజు అనగా ది.22.03.2017న జోతీ కన్వెక్షన్ హాల్ నందు టెన్త్ మరియు ఇంటర్ పరిక్షలలో ప్రతిభ కనపరిచిన పోలీస్ పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ గారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... పోలీసు పిల్లలు ఇంత చక్కటి ప్రతిభ కనపరచడం చాలా ఆనందంగా ఉందని, రేయనకాపగలనకా, ఎండనకా వాననకా పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ ఎంతోకష్టపడుతున్నారని, ఇంటిబాధ్యతలు అన్ని పోలీసు భార్యలు ఎంతో సమర్ధవంతంగా నిర్వహిచడమేకాకుండా వారి పిల్లల భవిష్యత్తును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని కొనియాడారు. తనకు తెలిసిన కొంతమంది ఐ.ఏ.ఎస్ మరియు ఐ.పి.యస్ ఆధికారుల తల్లిదండ్రులు పోలీస్ కానిస్టేబుల్స్ అని, ఇక్కడ ఉన్న ప్రతిఒక్కరూ కూడా కష్టపడి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి.శ్రీ హరికుమార్ ఐ.పి.యస్‌గారు, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు శ్రీ పాలరాజు, ఐ.పి.యస్ గారు, శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ ఐ.పి.యస్. గారు, కాంతిరాణా టాటా ఐ.పి.యస్ గారు, శ్రీ అమర్‌నాధ్ గారు, పోలీస్ పోలీస్ ఆఫీసర్స్ అసోషియేషన్ ప్రసిడెంట్ శ్రీ సోమయ్య, అసోషియేషన్ సభ్యులు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గోన్నారు.

---xx---